

'వెనకటికి ఒక ఆఫీసులో జరిగి నట్టు...' అంటూ ఆగింది రోజా రాణి అంటే ఆమె ఏదో చెప్పటోయి ప్రేక్షక వెలుల రియాక్షన్ చూడడానికి ఆగిందని అర్థం.

'వెనకటి గొడవలెందుగ్గాని మన ఆఫీసులో ఇప్పటి కబుర్లేమయినావుంటే చెప్పు. లేకపోతే మానెయ్!' అంటూ చిరచిర లాడింది శాంత.

అంటే రోజారాణి చెప్పేది వినటం [illegible] ఇష్టంలేకకాదు యీ చిరుచిర్లు. [illegible]వ్వరికీ తెలియని ఒక ఏగ్రిమెంటు వాళ్ళిద్దరి మధ్యా వున్నట్టుంది. వాళ్ళిద్దరినీ ఎప్పుడూ వుత్తరదక్షిణ ధృవాలా అనిపిస్తుంది చూసేవాళ్ళకి. ఒకరు నిప్పయితే ఇంకొకళ్ళు చెంబుడునీళ్ళు. ఒకరు ఎండయితే ఇంకొకళ్ళు వెన్నెల. అయితే ఏవళ్ళునిప్పు ఏవళ్ళునీళ్ళు ఎవరు ఎండ ఎవరు వెన్నెల అనేది చెప్పలేం. ఆ ఇద్దరి మూడ్సు అంత గమ్మత్తుగానూ, క్విక్‌గానూ మారిపోతుంటాయి. కాని ఒకటిమాత్రం ఖాయం. అందులో ఏ ఒక్కరూ ఎండయినా రెండోవారు వెన్నెలే.

చిత్రం ఏమిటంటే కనబడే వాళ్ళందరికీ వాళ్ళు హిరణ్యకశిపుడూ, నరసింహమూర్తుల్లా కనబడ్డా నిజానికి ఎంతో స్నేహంగా వుంటారు. జంటనగరాల్లో జంటనగరాల్లా ఇద్దరూ ఏయిర్ బేగ్ అంతంత లేడీస్ బేగ్‌లు భుజాలకి తగిలించుకొని (రెండూ ఒక్కలాంటివే) కనబడతారు, బయటకి ఎప్పుడు వచ్చినా.

'నే చెప్పబోయేది ఒక ఆఫీసులో ఎక్కడో జరిగిందికాదు. ప్రతీ ఆఫీసులోనూ ఎప్పుడూ జరిగేదే' అంది రోజా రాణి.

'ఐతే త్వరగా చెప్పి అఘోరించు.' అంది శాంత చిరాగ్గా.

'నీకు శాంతని పేరెవరు పెట్టారు అమ్మడూ ?'

'నీ తాత. ఇదేనా నువ్వు చెప్పబోయేది?'

'వెనకటికో గుమాస్తా గుర్నాథానికి జబ్బుచేస్తే వాళ్ళ డాక్టర్ ఒక నెలరోజులు పూర్తిగా రెస్ట్ తీసుకోమన్నాట్ట. అప్పుడు ఆ గుర్నాథం ఏంచేసుంటాడో చెప్పు...' అంది రోజారాణి.

'ఏం వుంది? వాళ్ళాఫీసరు కాళ్ళావేళ్ళా పడి నెల్నాళ్ళ శలవు శాంక్షను చేయించుకొని వుంటాడు.'

'అదిగో పప్పులో కాలేశావు. ఎంత పూర్వకాలం దానివే మా మామ్మా! అదేమీ కాదు. పెట్టినశలవు కేన్సిల్ చేయించుకొని డ్యూటీలో జాయినయ్యాడు.'

'నేన్నమ్మను ఏకథలోనో హాస్యానికి రాస్తారుగాని, ఏ గుమాస్తాగాడు యీ రోజుల్లో అంతపన్లేకండా వుంటున్నాడే ఆఫీసులో' అంది శాంత సవాలుగా.

'ఎదురుగా అతన్ని చూసయినా నా మాట నమ్మవా ?' అంది రోజారాణి.

వీళ్ళిద్దరి ప్రక్కసీట్లో కూర్చుని ఫైళ్ళు తిరిగేస్తున్నట్టు నటిస్తున్న సీతారాముడు రోజారాణి చూపించినవైపు చూసి మొహానికి 'యస్ సెవెన్' ఫైలు అడ్డం పెట్టుకుని కిసుక్కున నవ్వింది.

'ఏడిసినట్టుంది. నువు ఏడిపించడానికి దొరక్క దొరక్క ఆ అమాయకుడే దొరికాడా ?' రుసరుసలాడింది శాంత.

అది గోపాలంమీద అభిమానంతో మాత్రం కాదని మనం గమనించాలి. ఒక వేళ శాంతే అతన్ని ఇలా ఏడిపిస్తే రోజా

రాణీ కూడా ఇప్పటి శాంతలా అతన్ని అలా వెనకేసుకు వచ్చి తీరుతుందన్న వంగతి ఆ కిసుక్కున నవ్విన సీతారాముడికీ తెలుసు.

ఐతే ఆ సెక్షన్‌లో అంతగొడవకు కారకుడయిన గోపాలం మాత్రం నిర్వికార. నిర్వికల్ప, నిర్విచార నిత్యానంద స్వాముల వారిలా ఎదురుగా వున్న కాలండర్లోకే చూస్తున్నాడు. 'ఇంక మాపని ఇంతేనా' అన్నట్లు చూస్తున్న అతని టేబుల్ మీద ఫైళ్ల దీనదృక్కులుకూడా అతన్ని కదల్చ లేక పోయాయి. దానికి కారణం ఆ ఎదురుగా అతను చూస్తున్న కాలండరు ఏ జ్యోతిలక్ష్మిదో అయుంటుందనుకొంటే మళ్లీ ఇందాక శాంత కాలు వేసిన పప్పులోనే మనమూ కాలు వేసినట్లవుతుంది.

కృష్ణపరమాత్మ భగవద్గీతలో చెప్పి నట్లు గోపాలం దృష్టిని ఆకర్షించిన ఆ కాలండర్ నిమిత్తమాత్ర. (ఏంమాత్రా కాదు. నిమిత్త మాత్రుడికి స్త్రీలింగ శబ్దం) పైగా అది కేవలం అంకెల కాలండర్.

అసలు సంగతేమిటంటే, గోపాలం ఆ కాలండరువైపు చూస్తున్నాడన్నమాటే కాని, అతని (దివ్య) దృష్టికి మాత్రం అది ఒక సెవెంటీ ఎమ్మెమ్ సినిమా తెర. ఆ తెరమీద అతను నాల్గువారాల క్రితం తన ఇంట్లో జరిగిన దృశ్యాన్ని సినిమాలా చూస్తున్నాడు.

కాశీమజిలీకథల్లో దేవతా వస్త్రాల్లా గోపాలం చూస్తున్న ఆ సినిమా మనకంటికి కనిపించదు.

(ఏమిటి సార్! నేనేదో అంటే మీరలా నిరాశ పడిపోతే ఎలా? ఈ రోజుల్లో మన నాయకులు మాట్లాడలేని విషయంలేదు. మన రచయితలు చూడలేని విశేషం అసలే దు.)

ఆ గోపాలం చూస్తున్న సినిమా లాంటి దృశ్యాన్ని మ న మూ చూద్దాం రండి. నే చూపిస్తాగా.

* * *

మునుపున్న ఇంటికంటే సౌకర్యంగా వుంటుందని గోపాలం ఆ యింట్లో చేరాడు. అలా చేరేక అదే మొదటి ఆది వారం. సామాన్లన్నీ అతడూ, లలితా కలిసి చక్కగాసర్ది ఇంక విశ్రాంతి తీసు కుందామని అనుకున్నాడో లేదో తలుపు తట్టిన చప్పుడయింది

లలితేవెళ్లి తలుపు తీసింది.

'మీవారు వున్నారా అమ్మాయ్' అంటూ పక్కింటి పార్వతమ్మగారు.

'లోపలున్నారు. ఫరవాలేదు. రండి' అంటూ ఆహ్వానించింది లలిత. పళ్ళు బిగించి కోపంతో చూస్తున్న గోపాలాన్ని లోపలిగదిలోనే వుండమని సంజ్ఞచేసింది.

ఆవిడ వస్తూనే ఇల్లంతా కలియ చూస్తూ 'అరె! సామానంతా చక్కగా సర్దేశారే.' అని ఆశ్చర్యపోయి, అంతలోనే 'అప్పుడే పిండివంటలు కూడా చేశావేమిటి?' అంది ఆ ఆశ్చర్యాన్ని రెండు పెట్టి గుణిస్తూ.

'పిండివంట లేమిటి' అంది లలిత ఆవిడ ఆశ్చర్యానికి తన ఆశ్చర్యాన్ని కూడా కలుపుతూ.

'పిల్లలు జంతికలు, కారప్పూసలాంటివి ఏవో నములుతున్నట్లు వినిపిస్తేనూ?' అంది ఆ ఆశ్చర్యంలోంచి సగం ఆశ్చర్యాన్ని 'తీసివేసి' చప్పబడి పోతూ.

'అదంతా మా ఆయన కోపం. నామీద కోపంతో పళ్ళు పటపట కొరుకుతున్నా రంతే కాని ఎవ్వరూ పిండివంటలు తింటూండటంకాదు పార్వతమ్మగారూ!' అని లలిత మాత్రం ఎలా చెప్పగలదు? అయినా అలా చెప్పే అవకాశం లేకుండానే 'కెవ్వు'మని అరచిందావిడ. అదేదో దెయ్యాల సినిమాలో భూతాన్ని చూసిన హీరోయిన్లా.

'ఏం జరిగిం'దని లలిత అడక్కుండానే. 'ఏమిటండోయ్. మీ ఇంట్లో వంట కిరసనాయిలు స్టవ్ మీద చేస్తారా?' అంది పార్వతమ్మగారు. 'మీ ఇంట్లో హత్యలు చేస్తారా?' అని అడిగినంత ఆశ్చర్యంగా మొహం పెట్టి.

ఎదుటిమనిషిని కత్తితో పొడిచి ఆ కత్తి బయటికి లాగుతున్నప్పుడు పోలీసుల్ని చూసిన హంతకుడిలా బిక్కమొఖంవేసి 'అవు'నంది లలిత.

'ఒక గేస్‌పొయ్యి కొనుక్కోలేక పోయారూ! మన బిల్డింగులో మొత్తం ఆరువాటాల్లోనూ మీకొక్కళ్లకే లేదు.'

'ఏదో కొనలేదండీ!' అంది లలిత నిజంగానే హత్యచేసి బోన్లో నుంచున్న ముద్దాయిలా మొహం పెట్టి.

ఇంక మొదలెట్టింది ఆవిడ, గేస్ పొయ్యివల్ల ఎన్ని వుపయోగాలున్నాయో చెప్పటం. పూర్వకాలంలో నలుడు, భీముడు గేస్ పొయ్యిమీదే వంటచేసి అంత పేరు పొందారట. మనం ప్రతీ అరగంటకీ కాఫీ ఎలా తాగుతామో అదేవిధంగా దేవతలు కూడా అమృతాన్ని గేస్ పొయ్యి మీదే వెచ్చబెట్టుకుంటూ ప్రతీ అర్ధ గంటకీ తాగుతూ వుంటారట.

ఎంతసేపు విన్నా గోపాలానికి ఆవిడ మాటలకి 'మొదలు' అనేది వుందన్న విషయం మాత్రమే తెలిసింది కాని 'అంతం' ఎక్కడవుందో అర్థంకాలేదు.

ఇద్దరు ఆడవాళ్లు కలిస్తే వాళ్ళు మాట్లాడేదంతా ఒట్టి 'గేస్' అనీ అందులో ఏ విశేషమూ వుండదనీ, గోపాలానికి తెలుసు. కాని వాళ్లు ఇలా 'గేస్'ని గురించి గంటలకొద్దీ 'గేస్' కొట్టగలరన్న పాఠాన్ని అతనికి నేర్పిన ఘనతమాత్రం పార్వతమ్మగారిదే.

ఆరోజు లలితతో కలిసి మేట్నీకి వెడదా మనుకొన్నాడు గోపాలం. కనీసం సెకండ్ షోకయినా వెళ్ళడమవుతుందా అనే బెంగ ప్రారంభమయింది గోపాలానికి. దానికి తోడు పొద్దుట పదిగంటలకి అలవాటు ప్రకారం తిన్న పది మెతుకులు తప్పించి కడుపులో ఏమీ పడకపోవటంవల్ల అతని కడుపు ఒక గేస్ పొయ్యిలా మండటం ప్రారంభించాక పార్వతమ్మగారు,

'ఐతే వస్తానమ్మాయ్, గేస్ పొయ్యి కొనడం మరచిపోకేం' అంటూ నిష్క్రమించింది.

'మంధర వెళ్లిపోయిందా?' అడిగాడు గోపాలం అగ్గిమీద గుగ్గిలం అవుతూ.

అతనికేసి ఒక్కక్షణం వింతగా చూసి.

'ఆవిడపేరు పార్వతమ్మ. మంధర కాదు అదీ కాకుండా మీ కసలే ఆకలి మీద నీరసంకూడ వచ్చినట్లుంది.' అంది లలిత.

'ఏడిచినట్లుంది. నాచేత గేస్‌పొయ్యి కొనిపించమని ఆవిడ అంత దుర్బోధ చేస్తే...'

'మీది మరీ చోద్యంగా వుందేండి! ఆవిడ మన మంచి గురించే కదా చెప్పింది? ఏమండీ! ఆ గేస్‌పొయ్యి కొనరూ? దానిమీద

పెంచి తియ్యటం నీరత్ తెలికనే అంది లలిత.

'అయింది. ఆ మంధర మాటలు నీకు బాగానే తలకెక్కాయి.'

'అదిగో మళ్ళీ ఆ మాటే అనకండి. మన మంచి కోసం చెప్తే ఆవిడ మంధర అయిపోయిందా? అయితే నేను 'కైక'ననా మీ వుద్దేశ్యం?'

'ముమ్మాటికీ ఆవిడ మంధరే. ఒకవేళ నువ్వు 'కైక'లా తయారయినా నేను దశరథుణ్ణి మాత్రం కాదు నీ కోరిక తీర్చడానికి' అంటూ కోపంతో బయటికి నడిచాడు గోపాలం.

అంతకంటే కోపంతో — అంతకంటే బయటికి — పుట్టింటికి నడిచింది లలిత.

* * *

ఫ్లాష్‌బేక్‌తో గోపాలం కేలండరు తెర మీద చూస్తున్న సినిమా మాట్నీ అయిందిగా. మళ్ళీ సినిమా తరువాత 'జనగణమన' ప్రారంభం కాకుండా త్వరగా గోపాలం దగ్గరకి వెడదాం రండి.

'ఒరేయ్ గోపాలం, ఆఫీసు కట్టేసి అరగంటయింది. లే...' అని సూరిబాబు వచ్చి గోపాలం భుజం పట్టుకొని కుదిపి లేవదీశాడు.

'వీళ్ళంతా వెళ్ళిపోయారా?' అడిగాడు గోపాలం తన సహోద్యోగుల నుద్దేశించి.

'అహ! గడియారం 5 గంటలు కొట్టినా సీట్లోంచి కదలని నీ సిన్సియారిటీని మన 'హెడ్' చూస్తే మెచ్చుకుంటాడేమోకాని మన వాళ్ళెలా సహిస్తారు? అక్కడికీ ఆడా మగా అంతా ఐకమత్యంగా కూడా నీ ఏకాగ్రతని మార్చలేక విఫలమనోరథులై కాస్సేపు విసుక్కొని మరీ వెళ్ళిపోయారు.' అన్నాడు సూరిబాబు.

'కళ్ళు తెరచి నిద్రపోయే ప్రాణి ఏది?' అని శాంత అడిగితే 'మన గోపాలంగారే' అంది సీతారాముడు.

'ఏడిపించడానికి పాపం ఆ అమాయకుడే దొరికాడా!' అని విసుక్కుంది రోజారాణి—అంతకు ముమవు శాంత తన మాటలకీ విసుక్కున్నట్టు.

ఐతే యిలా జరిగిందన్న విషయాన్ని సినిమా తారలు బ్లాక్‌మనీని, మన నాయకులు నిజాన్ని దాచినట్టు దాచాడు సూరిబాబు. అలా దాచడంలో సూరిబాబు స్వార్థం అస్సలు లేదు. సూరిబాబు కనుక ఆ విషయాన్ని చెప్పివుంటే తనకు జరిగిన అవమానానికి గోపాలం ఏడిచి ఏడిచి ఆ కన్నీటి వరదలతో వాళ్ళ ఆఫీసు భవనాన్ని ముంచేసి వుండేవాడు. (సూరిబాబులాటి నిస్వార్థ త్యాగులకు జై.)

ఇద్దరూ కలిసి (అనే కన్నా — సూరిబాబు గోపాలాన్ని తీసుకుని అంటే బాగుంటుంది.) ఆఫీసులోంచి బయటికి వచ్చారు. తన ప్రక్కనే 'మమ్మీ'లా నడుస్తున్న గోపాలాన్ని చూసి జాలిపడిన వాడై సూరిబాబు,

'ఏరా గోపాలం! మరి అంత విరాగిలా వుంటే ఎలా? నీ మనస్సుకి కాస్త ఛేంజ్ కావాలి. ఈ పూట మా యింట్లో భోంచేద్దువుగాని రా.' అన్నాడు సూరిబాబు.

వర్షంపడ్డ రోజు కాలవొడ్డున నడవబోయి జర్రున జారి ముందు బురదలోనూ తరువాత దాని ప్రక్కనే వున్న కాలవలోనూ పడ్డట్టయింది గోపాలం పని. ఎప్పుడూ కనీసం టిఫిన్ కయినా పిలవని సూరిబాబు ఆహ్వానానికి గోపాలం ముందు ఆశ్చర్యంలో పడిపోయాడు. ఆపైన మొహమాటంలో పడిపోయాడు. అలాగ ఆ రెండింటిలోనూ మునిగి, ఈతకొట్టి, అలసిపోయి చివరకి,

'అది కాదోయ్! నోటీసయినా ఇవ్వకుండా మీ ఇంటికి భోజనానికి వస్తే మా చెల్లాయికి కాస్త ఇబ్బందవుతుందేమోనని.'


అంటూ నసిగాడు పిరపంగా.

'ఏడిశావులే పద.' అని సూరిబాబు గోపాలం భుజంమీద గట్టిగా తట్టడం 'దో సవారీ'కి ఒక రిక్షాని బేరమాడి అందులోకి గోపాలాన్ని తెక్కి వుచ్చుకొని బార్సే పెట్టడం అన్నీ అరక్షణంలో జరిగిపోయాయి. ఆ తరువాత వాళ్ళిద్దరూ కలిసి సూరిబాబు ఇంటికి చేరుకోవడానికి మాత్రం పద్దెనిమిది నిముషాలు పట్టింది.

గోపాలాన్ని చూసి, ఆ తరువాత అతను భోజనానికి వచ్చాడన్న సంగతి తెలిసి సత్యవతి,

'నే కాపురాని కొచ్చిన ఇన్నేళ్ళలోనూ ఆయనకి ఇలాంటి మంచి బుద్ధి కలిగిందంటే ఆశ్చర్యంగానే వుందన్నయ్యా' అంటూ తన ఆనందాన్ని గోపాలానికి తెలియజేసింది.

ఐతే భోజనంవేళ సమీపిస్తున్నప్పటికీ సత్యవతి గోపాలానికి అదనంగా వంటచేసే ప్రయత్నం ఏమీ చెయ్యకపోవటంతో అతని



...లు గుబగుబ లాట్టముూ, కడుపు కరకర్లాట్టం ప్రారంభించాయి. ఈ మొగుడూ పెళ్లాలిద్దరూ కలిసి తనని భోజనానికని పిలిచి ఫూల్ చెయ్యటంలేదు కదా అని అనుమానమొచ్చి ఏప్రిల్ ఫస్టేమోనని చేతికున్న డేట్ వాచీ వైపు ఒకసారి చూశాడు గోపాలం.

చివరికి అతని బాధను గుర్తించినట్లుగా,

'సత్యవతీ, గోపాలానిక్కూడా వంట చెయ్యవూ?' అన్నాడు సూరిబాబు.

'ఎంతసేపండీ చిటికెలో చెయ్యనూ?' అంటూ ఆమె లోపలికి వెళ్ళింది.

'ఇప్పుడు బియ్యం వడేస్తే ఎప్పటి కవుతుంది వంట? వీళ్ళింటినుంచి తన భోజనం అయి బయటపడేసరికి అర్ధరాత్రయ్యేలా వుంది' అనుకున్నాడు గోపాలం. ఏమాట కామాటే చెప్పుకోవాలి. లలిత ఇంత రాత్రివరకూ ఎప్పుడూ తన భోజనానికి ఆలస్యం చెయ్యలేదు అవికూడా అనుకున్నాడు గోపాలం.

ఐదు నిముషాలు పోయాక వంటింట్లోంచి పైట చెంగుకి చెయ్యి తుడుచుకొంటూ వచ్చిన సత్యవతిని చూసేసరికి గోపాలం బక్క (ఆకలి) కోపం మరీ ఎక్కువయింది.

'నిజం చెప్పాలంటే చెల్లాయ్! మీ వదినయితే ఈసరికి అన్నంకూడా వండి వచ్చేసేది.' అన్నాడు గోపాలం (అది నిజం కాదని అతని అంతరాత్మ హెచ్చరిస్తున్నా)

'నువ్వనేది ఏవిటన్నయ్యా!' అంది సత్యవతి తెల్లబోయి.

'బియ్యం కడిగి ఎసరు పెట్టడానికి మువ్వింత టైం తీసుకొంటేను.'

సూరిబాబూ, సత్యవతీ ఒక్కక్షణం మొహం మొహం చూసుకొని ఆ తరువాత విరగబడి నవ్వేరు. ఈసారి తెల్లబోవటం గోపాలం వంతయింది.

'అదికాదు గోపాలం. వంటంతా పూర్తయిపోయింది' అన్నాడు సూరిబాబు.

గోపాలం మొహం మొదట కందగడ్డలా తరువాత చింతాకంత చేసుకొని భోజనానికి లేచాడు.


సూరిబాబు గోపాలాన్ని వంటింట్లోకి తీసుకెళ్ళి ప్రొఫెసర్ సర్కార్‌గారి మేజిక్ ప్రోగ్రాంలో లాగ తను వారంరోజుల క్రితం


కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి



"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, యెర్రరంగు, పొడలు, దద్దులు, గజ్జి మరియు చెడ్డనీరు వ్యాపించినందువ ఏర్పడు ...
పుట్టించు రణములు కుదురును
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్య & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.





# గోపాలం...

కొన్న గేస్ స్టవ్‌ని చూపించి దాన్ని వాడటం ఎలాగ. దానివల్ల వంటెంత త్వరగా అయిపోతుంది అన్న విషయం మీద గంటన్నర ఏకధాటిగా వుపన్యసించాడు. ఆ తరువాత కాని గోపాలాన్ని భోజనానికి కూర్చోనివ్వలేదు.

(ఒరేయ్! సూరిబాబూ!! ఎప్పుడూ ఇంటికి పిలిచి కాఫీనీళ్ళయినా ఇవ్వని నువ్వు నన్ను భోజనానికి పిలవటానికి కారణం ఇదా! నాకీరోజ్జైన అన్యాయానికి బదులు తీర్చుకోలేకపోతానా!)

'అన్నపూర్ణ సత్యా! నీకిది న్యాయమా!! అప్పడం ఒక్క గోపాలానికే వేసి నాకు వెయ్యకపోవుట!!!' అన్నాడు సూరిబాబు సత్యవతో.

'అయ్యో! నేనివాళ అసలు అప్పడాలే వెయ్యలేదండీ' అందామె.

'అబ్బే!! గోపాలం ఏదో పటపటా కొరుకుతూ నముల్తుంటేనూ!' అంటూ నీళ్ళు నమిలాడు సూరిబాబు.

'ఒరేయ్! గోపాలం!! నీకెప్పుడూ పళ్ళు పటపట్లాడించడమేనా పని. అది చూసి పక్కింటి పార్వతమ్మగారు జంతికలు నములుతున్నా వనుకొంది. సూరిబాబు అప్పడా లనుకొన్నాడు. నీకెప్పుడు బుద్ధొస్తుందిరా' అని తనమీద తనే కోప్పడేసుకొన్నాడు గోపాలం— చచ్చి స్వర్గాన (ఏమో! నరకంలోనూ అవొచ్చు) వున్న తన బామ్మగారి పక్కిలో.

భోజనాలయిపోయేక తన కోపాన్నంతా నోట్లోవున్న వక్కపొడిమీద చూపిడుతూ తన కారోజు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకోవటం ఎలాగా అని ఆలోచిస్తున్న గోపాలానికి వంటింట్లోంచి వస్తున్న సత్యవతి కనబడింది.

వెంటనే ముందు వెనకలు చూసుకోకుండా 'వంటగిన్నెలు సర్దడానికి ఇంత సేపా? ఇదే మీ వదినయితే చిటికెలో చేసేసేది' అన్నాడు.

క్రిందటిసారిలా యీసారి సత్యవతి తెల్లబోలేదు. గోపాలం వాలకం ఆవిడకేమీ కొత్తకాదు. వంటకాల్లో ఎప్పుడయినా కారం ఎక్కువయినప్పుడూ, మరికొన్ని అలాంటి సందర్భాల్లోనూ అతను ఇలా 'హా! హా!!' కారాలు చేస్తుంటాడని ఆమెకి తెలుసు. ఐనా ఆవిడ మాత్రం ఎన్నిసార్లని వూరుకొంటుంది.

నిల్చున్న పళంగా అతన్ని వంటింట్లోకి తీసుకెళ్ళి చూపించింది అక్కడి గిన్నెలు. 'ఈమధ్య ఆడాళ్ళు కూడా నేర్చుకున్నారా మేజిక్.' అనుకుని ఆశ్చర్యపోయాడు. గోపాలం అప్పుడే తోమబడి వరుసగా పేర్చబడ్డ తళతళా మెరుస్తున్న స్టీలు గిన్నెల్ని చూసి.

అరగంటక్రితం సూరిబాబు తీసుకొన్న డ్యూటీని ఇప్పుడామె తీసుకొంది.

గేస్‌పొయ్యిమీద వంటచేస్తే గిన్నెలు మసిబారవనీ వాటిని ఒక్కసారి 'విమ్'తో అలా తోమగానే మిలమిలా మెరుస్తుంటా యనీ గంటసేపు సోదాహరణ ప్రసంగం చేసింది.

చిత్రం. దానికి గోపాలానికి కోపం రాలేదు. అతనికి ముందు తలతిరిగి పోయింది. ఆతరువాత మనసు తిరిగి పోయింది.

మొత్తంమీద మరో పావుగంటకి తపస్సు తరువాత బోధివృక్షం క్రిందనుంచి బయటకు వచ్చిన బుద్ధుడిలా — సూరిబాబు ఇంట్లోంచి బయటపడ్డ గోపాలానికి జ్ఞానోదయ మయినట్లయింది.

ఆతరువాత ఇంకోగంటకి ఇల్లు చేరుకొని నిద్రపోయేముందు అనిపించింది అతనికి 'యీ విశాల ప్రపంచంలో కనీసం గేస్ పొయ్యయినా లేకపోతే బ్రతకటం కష్టం' అని.


తెల్లవారిన తరువాత పెళ్ళిచేసుకోబోతున్న పెళ్ళికుమారుడిలాగ ఆ రాత్రంతా గడిపాడు గోపాలం. తెల్లవారుఝామున 'కోడి'ని భుజంతట్టి లేపి తను బట్టలేసుకుని బయలుదేరాడు. ఆఫీసరు ఇంటికివెళ్ళి, అర్జెంటు డొమెస్టిక్ వర్కుందని రెండుగంటలు లేటు పర్మిషన్ తీసుకుని ఎక్కిన సిటీబస్ ఎక్కకుండా ఆరు సిటీబస్సులు మారి ఆరు ఆరగంటల తరువాత చేరుకున్నాడు 'కాళీగాస్ కంపెనీ'కి.

కంపెనీ ఆవరణలో వరుసగా కుర్చీల్లో యాభై అరవైమంది, కూర్చునివున్నారు. గోపాలం చెయ్యి పేంటు జేబులోంచి తీసి ఒకవేలు ముక్కుమీద వేసుకొని 'బాబా!' అనే ఆశ్చర్యార్ధకాన్ని స్వగతం పలుక్కున్నాడు.

మనదేశంలో నిరుద్యోగ రాక్షసి ఎంత భయంకరంగావుంది? అనుకున్నాడు గోపాలం వాళ్ళనందర్నీ చూసి. కంపెనీలో ఏదో ఒకచిన్న తాత్కాలిక వుద్యోగమేదో వుంటే దానికి అభ్యర్థుల్ని పిలిచివుంటారు.

అదృష్టవశాత్తూ తనకి ఏదో ఒక వుద్యోగంవుంది కనుక గాని, లేకపోతే వాళ్ళందరి తరువాత చివర ఒకకుర్చీ వేయించుకొని తనుకూడా కూర్చోవలసి

6



వచ్చేదికదా!

అక్కడ గాడ్రెజ్ టేబిల్స్‌ముందు కూర్చుని పనిచేసుకుంటున్న గుమాస్తాలని చూస్తే ఎంతో ముచ్చటేసింది. గోపాలానికి.

(అయ్యా! గుమాస్తా సోదరులూ!! మీరంతా ఎంత అదృష్టవంతులయ్యా! మీ పెళ్ళాలెవరూ మా ఆవిళ్ళా గేస్‌పొయ్యి కోసం కోపగించి పుట్టింటికి వెళ్ళే అవకాశమేలేదు కదా? మీ అదృష్టమే అదృష్టమండీ.)

కాస్సేపటికి తన తన్మయత్వంనుంచి తేరుకుని, అక్కడవున్న గుమాస్తాలనందర్నీ పరిశీలించి తన మనస్సుకి నచ్చిన ఒకతని దగ్గరకి వెళ్ళి తనొచ్చిన పని చెప్పాడు గోపాలం.

'అలాగా! వెళ్ళి అక్కడ వరసలో కూర్చోండి.' అన్నాడతను.

'మీరు పొరబడుతున్నట్లున్నారు. నేను వచ్చింది వుద్యోగంకోసంకాదు; గేస్‌పొయ్యి గురించి.'

'వాళ్ళంతా వచ్చిందీ గేస్‌పొయ్యి కోసమేనండీ.' విసుక్కున్నాడతను.

హతాశుడై పోయాడు గోపాలం. భార్య అలకకు గురైన తనలాంటి అభాగ్యులా వీళ్ళంతా? ఇప్పుడు తనేం చెయ్యాలి. తనలాటి పరిస్థితులలోనే తన అభిమాన డిటెక్టివ్ సౌమిత్రి ఒకసారి ఏం చేశాడంటే,

(డిటెక్టివ్ సౌమిత్రి ఆఫీసు ప్యూను దగ్గరికి వెళ్ళి చేతో ఒక పదిరూపాయల నోటు అతని కళ్ళముందు పెట్టి 'ఇది నీ సొంతం కావాలనుందా?' అన్నాడు. ప్యూను కళ్ళు ఆశతో మెరిశాయి. వెంటనే నోటు అందుకోబోయాడు. డిటెక్టివ్ సౌమిత్రి కోటుజేబులోంచి మరో పది రూపాయల నోటుతీసి,

'ఇది కూడా నీదవుతుంది, నేనడిగిన దానికి సమాధానం చెప్తే...' అన్నాడు.

చివరకి వేరే చెప్పాలా, డిటెక్టివ్ సౌమిత్రి తనక్కావలిసిన సమాధానం అతని దగ్గర్నుంచి రాబట్టాడని.)

గోపాలంలో ఆశ మొలకెత్తింది. చుట్టూ చూశాడు. అక్కడ ఒకడవాలీ నిలబడోతు వుంటే అతని దగ్గరికి వెళ్ళి చివరూ చూడకుండా ఒక పదిరూపాయల నోటు అతనికి చూపించి,

'ఇది నీ సొంతం కావాలనివుందా?' అన్నాడు.

అతను గోపాలంకేసి వింతగా చూసి 'నాకు అది అక్కర్లేదు కాని మీరు మా మేనేజరుగారి దగ్గరకు వెళ్ళాలంటే వెళ్ళండి. ఆయన మంచోడు. మీకు త్వరగా గేస్‌పొయ్యి వచ్చేటట్లు చేస్తాడు' అన్నాడు.

గోపాలానికి తన తలకాయతీసి హిప్ పాకెట్‌లో దాచుకోవాలనిపించింది. కాని అలాచేస్తే ఆ కంపెనీ మేనేజరు తలకాయ లేని తనతో మాట్లాడడేమోనని భయం వేసి ఆపని చెయ్యలేదు.

గోపాలం మేనేజరుగారి గదిలోకివెళ్ళి ఆయనతో తన కష్టాల్ని చెప్పుకుంటే ఆయన ఈ విషాదగాధ విని కన్నీళ్ళు ఆపుకోలేక ఆ కన్నీళ్ళతో తన ఆఫీసు కాగితాలు ఎక్కడ పాడయిపోతాయోనని భయపడి,

'మీరు నిశ్చింతగా వుండండి. మీ యింటికి గేస్‌పొయ్యి యమర్జంటుగా రెణ్ణెల్లల్లో వచ్చేట్లు చూస్తాను' అన్నాడు.

'యమర్జెంటు అంటే రెండునెలలా?'



# పోషణ, బలానికి పెట్టిన పేరు-బాదంకాయలు. మీ జుట్టు చిరకాలం ఒత్తుగా, మెత్తగా వుండాలంటే వాటికి పోషణ, బలాన్ని ఇచ్చే ఒక తలనూనె కావాలి అదే-ల్యూర్ ఆమండ్ హెయిర్ ఆయిల్.

ల్యూర్ ఆమండ్ హెయిర్ ఆయిల్ అసలైన బాదంకాయలు,*ఖనిజ లవణాలనుంచి తయారు చేయబడింది. ల్యూర్ ఆమండ్ హెయిర్ ఆయిల్ శోషించియున్న మీజుట్టు కుదుళ్ళకు పోషణ, బలాన్ని చేకూర్చి ఒత్తుగా పెరుగుటకు దోహదమవుతుంది.

ప్రతి రోజు వాడినట్లయితే వెంట్రుకలు రాలకుండా వుంటాయి.

మీ జుట్టుకు పోషణ, బలాన్ని చేకూర్చే తలనూనె-ల్యూర్ ఆమండ్ హెయిర్ ఆయిల్





# గోపాలం ...

అంటూ ఆశ్చర్యపోయాడు గోపాలం.

'అవునండీ! ఆ బయట కూర్చున్న వాళ్ళకి గేస్‌పొయ్యి విన్నాళ్ళకి వస్తుందను కొన్నారు. పదినెలలకి' అన్నాడు మేనేజరు.

చేసేది లేక బయటకు నడిచాడు గోపాలం.

బయటకు వస్తూ అనుకున్నాడు ఇంత పెద్ద కంపెనీలో తనకి అర్జంటుగా ఒక గేస్‌స్టవ్‌ని సప్లయి చెయ్యలేని ఈ కంపెనీకి 'కాళీగేస్ కంపెనీ' అని పేరుపెట్టే బదులు 'ఖాళీగేస్ కంపెనీ' అని పేరెడితే సరిగ్గా సప్పేది కదా అని.

ఆ తరువాత ప్రారంభమయ్యాయి అసలు కష్టాలు గోపాలానికి.

నాలుగురోజుల కాజువల్ లీవులు, ఐదారు పెర్మిషన్లు పెట్టి కాళీగేస్ కంపెనీ చుట్టూ తిరిగాడు గోపాలం. ఎన్నిసార్లు తిరిగినా ఆ కంపెనీ మేనేజరు నిర్ణయించిన గడువు రెండు నెలలూ గడిస్తేగాని గేస్‌పొయ్యి అతనింటికి వచ్చే సూచనలేవీ కనబడలేదు.

ఈలోగా గోపాలం ఆఫీసులో వాళ్ళకే కాదు జంటనగరాల్లో అందరికీ ఆతను గేస్‌పొయ్యి కొనబోతున్నట్లు తెలిసి పోయింది. ఆఫీసులో వాళ్ళంతా గోపాలం గేస్‌పొయ్యి సంపాదించటం కోసం నాలుగు రోజుల్లీవు బోలెడు పెర్మిషన్లు వాడేశాడని తెలిసి ఎవరి ముక్కులమీద వాళ్ళు వేళ్ళు వేసుకొని ఆ తరువాత ఒక క్యూలో వచ్చి గోపాలాన్ని పరామర్శించటం ప్రారంభించారు. జంటనగరాల్లో వాళ్ళందరికీ ఆ మధ్య అమెరికానుంచి తీసుకొచ్చి ప్రదర్శించిన 'చంద్రమండలపు రాయి'లాగ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ అయ్యాడు గోపాలం. ఈవిధమైన గోపాలం పలుకుబడి చూసి ఒకళ్ళిద్దరు అతన్ని ఎలక్షన్లలో పోటీ చెయ్యమని సలహా యిచ్చారు కూడా.

'ఓట్ ఫర్ ఇందిరా' అనే ఎన్నికల స్లోగన్ కంటే 'గోపాలం గేస్‌స్టవ్ కొన బోతున్నాడు' అనేది ఎక్కువ ప్రచారాన్ని పొందింది.

ఇంత జరిగినా గోపాలానికి గేస్‌పొయ్యి మాత్రం దొరకలేదు అతన్ని ప్రతివారూ 'ఏమండీ కులాసాయేనా?' అని పలుకరించే బదులు 'గోపాలంగారూ! గేస్‌స్టవ్ వచ్చిందా?' అని అడగటం ప్రారంభించారు.

ఇది భరించలేక రెండునెలలు గడువు పూర్తవకపోయినా గోపాలం పధ్నాలుగోసారి కాళీగేస్ కంపెనీకి ఫోను చేశాడు. ఆ రోజున,

'నేను . గోపాలాన్ని ఫోను చేస్తున్నా నండీ, ఫలానా మంత్రిగారి ఇంటికి ప్రక్క వుంటున్నాను.'

'అలాగా సార్! చెప్పేరు కాదేం? ఇవాళ మధ్యాహ్నంలోగా పంపించేస్తాం సార్!' అన్న కంపెనీవాళ్ళ సమాధానం విని గోపాలం తన చెవుల్ని తనే నమ్మలేక పోయాడు. గేస్‌పొయ్యిని రిసీవు చేసుకోవ డానికి తను ఆరోజు మళ్ళీ ఆఫీసుకి సెలవుపెట్టి ఇంట్లోనే వుండిపోయాడు.

ఆరోజున మధ్యాహ్నం గేస్‌పొయ్యి రావటం గోపాలం జీవితంలో మరపురాని మధురాతి మధురక్షణం. అంత ఆనందాన్ని తను జీవితంలో ఎప్పుడూ రుచి చూడ లేదు. కాళీగేస్ కంపెనీ మేనేజరుకి తన మనస్సులోనే అనేక కృతజ్ఞతలు చెప్పు కున్నాడు.

వాళ్ళావిడ లలితకి ఒక ఉత్తరం రాసి పారేశాడు, 'నువ్వింక రానవసరం లేదు. నేను గేస్‌పొయ్యి కొనుక్కొన్నాను' అని. అప్పటికిగాని అతనికి ఆవిడమీద కసి తీర లేదు.

ఆరోజు సాయంత్రం తనింట్లో కాఫీ టిఫిన్‌లకు రమ్మని ఆఫీసులోని తన కిష్టులయిన సహోద్యోగులనందర్నీ ఆహ్వానించాడు.

రావలసిన వాళ్ళంతా వచ్చిన తరువాత వాళ్ళ ఎదురుగా అయిదు నిముషాలలో కాఫీటిఫిన్‌లు తయారుచేసి తన పాకశాస్త్ర ప్రవీణత, గేస్‌పొయ్యి వల్ల ఎంత త్వరగా వంట చెయ్యొచ్చో అన్న విషయాన్నీ చూపాలని గోపాల పుద్దేశ్యం.

సాయంత్రం ఆరయ్యేసరికి అందరూ బిలబిలాడుతూ అతని యింటికి చేరు కున్నారు.

అంత తక్కువ వ్యవధిలో గేస్ పొయ్యిని సాధించగలిగినందుకు గోపాలాన్ని వాళ్ళంతా అభినందించారు. కొందరు అతనిని ఆకాశాన్నుంచి భూమికి గంగను తెచ్చిన భగీరధునితో పోల్చారు. గోపాలం తనకి పొగడ్తలు యిష్టంలేనట్లు మొహం పెట్టి వాటినన్నిటినీ స్వీకరించాడు.

కాఫీ టిఫిన్‌లు తయారు చెయ్యబోయే ముందు అతిధులందరినీ గేస్‌పొయ్యి దగ్గరకి తీసుకువెళ్ళి దాన్నెలా వుపయోగించాలో చెప్పబోతుంటే వీధి గుమ్మం దగ్గిర అడుగుల చప్పుడయ్యింది. అందరూ అటు చూశారు. అక్కడ గేస్ కంపెనీ అసిస్టెంట్ మానేజరు.

గోపాలం ఆశ్చర్యం, ఆనందం వర్ణనాతీతం. 'రండి! రండి!! మంచి సమయానికి వచ్చారు.' అంటూ ఆహ్వానించారు.

గేస్ కంపెనీ అసిస్టెంట్ మేనేజరు గొంతు సవరించుకొని.

'క్షమించాలి! గేస్‌పొయ్యి గురించి యీరోజు మంత్రిగారు ఫోను చేశారు. ఇవాళ రెడీగా వున్న దీన్ని 'ఆయనకి పంపించాము పొరపాటున మా మనిషి దీన్ని మంత్రిగారి ఇంటిప్రక్కనే వున్న మీకు డెలివరీ చేశాడు. ఇప్పుడు దీన్ని ఆయనకి ఇవ్వకపోతే మా పరువు పోతుంది. మీకు మరోటి సాధ్యమయినంత త్వరలో సప్లయి చేస్తాం...'

అంటూ నీళ్ళు నమిలాడు. గోపాలం హొయ్యబారి పోయాడు. అతని జవాబుకి ఎదురు చూడకుండానే కంపెనీ మనుషులు ఇంట్లోని గేస్‌పొయ్యిని బయటకు సాయం పట్టారు. నోటమాటలేక అలాగే నిలబడి పోయిన గోపాలానికి థేంక్స్ చెప్పి అసిస్టెంటు మేనేజరు వెళ్ళిపోయాడు.

పాఠకులూ!!

అప్పటి గోపాలం పరిస్థితిని వర్ణించ మిమ్మల్ని శోకానికి గురిచెయ్యను. మీరే వూహించుకోండి అప్పటి పరిస్థితిని.

కాని ఒక్క విషయం మాత్రం చెప్పాలి. ఇది జరిగిన నాల్రోజులకు లలిత దగ్గర్నుంచి గోపాలం వుత్తరంకి జవాబు వచ్చింది.

'గేస్‌పొయ్యి వచ్చింది కనుక నేను రానవసరంలేదని రాశారు. ఈ మగాళ్ళు ఆడవాళ్ళని ఎందుకు పెళ్ళాడుతారో నాకు అర్థం కావటం లేదు తలోక గేస్‌పొయ్యిని పెళ్ళిచేసుకుంటే సరిపోయేదిగా' ●